ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

తాడ్వాయి, జనవరి 22 : వన్ టైం యూజ్ ప్లాస్టిక్‌తో ప్రమాదం పొంచి ఉన్నదని, దాని నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీపీవో వెంకయ్య కోరారు. మేడారం సమ్మక్క భవన్‌లో సోమవారం జిల్లా పెసా కో-ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ అధ్యక్షతన జిల్లాలోని పంచాయతీ మొబిలైజర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. జాతరకు దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు చెప్పారు. భక్తులు ప్రత్యామ్నాయ క్లాత్ సంచులను వినియోగించాలని కోరారు. ఇందు కోసం జాతరలో విస్తృతంగా అవగాహన, ప్రచారాలు చేడుతున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కృష్ణకాలనీ, జనవరి 22 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన్ ఆస్పత్రి యజమాని తౌటం ప్రభాకర్ తల్లి కిష్టమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సోమవారం భూపాలపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కవ్వంపెల్లి శేఖర్ పాల్గొన్నారు.

వెంకటాపూర్ : హోమాలు చేస్తున్న భక్తులు

మంగపేట : జాగృతి సంచికను ఆవిష్కరిస్తున్న భక్తులు


కాటారం : గారెపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీసీతా రాముల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

అంతా రామమయం

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో మార్మోగిన ఆలయాలు
- సకల జనుల ఆధ్వర్యంలో శోభాయాత్రలు
- దేవాలయాల్లో అన్నదానాలు
- ఎల్ ఈడీ స్క్రీన్ల ద్వారా బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ వీక్షణ
- పల్లెల్లో పండుగ వాతావరణం
- పూజల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ప్రజలు

వాజేడు : పేరూరు రామాలయం వద్ద మంగళహారతులతో మహిళలు

గణపురం : మండలకేంద్రంలోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. దేవాలయ ఆవరణల్లో ప్రత్యేకంగా ఎల్ ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయగా రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను భక్తులు వీక్షించారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్, యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హోమాలు కాల్చారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు చేశారు. ప్రతి ఇంటింటా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు చల్లుకొని శ్రీరామ జపంతో పూజలు చేశారు. రాత్రి పూట ఇంటి ఆవరణలో దీపాలు వెలిగించడంతో పల్లెలు శోభాయమానం సంతరించుకున్నాయి. ములుగు జాతీయ రహదారిపై శ్రీరాముడి జెండాలతో బార్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు శోభయాత్ర నిర్వహించారు. మల్లంపల్లి ఆలయంలో నిర్వహించిన పూజలో ఎస్సై వెంకటేశ్వర్, సర్పంచ్ చంద కుమారస్వామి పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాల ఆర్ట్ టీచర్ రమేశ్ రావి ఆకులపై అయోధ్య రామ మందిరం, శ్రీరాముడు, హనుమాన్,శ్రీ సీతారాముల ప్రతిమను చిత్రీకరించారు. గోవిందరావుపేట మండలం దుంపిల్లగూడెంలో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బొబ్బ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించారు. వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఎస్సై చల్లా రాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకటాపూర్ రామాలయంలో సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, నల్లగుంట వేణుగోపాలస్వామి ఆలయంలో సర్పంచ్ మండల సుచరితా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు డోలి రజిత శ్రీనివాస్, జగన్‌మోహన్‌రావు, కుమారస్వామి, మేకల మహేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేశ్, ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు


ఏటూరునాగారం : రావి ఆకులపై రమేశ్ వేసిన అయోధ్య చిత్రాలు

ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో సర్పంచులు నడిపెల్లి మధుసూదన్ రావు, మాదం మమతా సుధాకర్, ఐలోని శశిరేఖా రాంచంద్రరావు, తాళ్లపెల్లి మంజులా భాస్కర్‌రావు, చెరుకు కుమార స్వామి, ఆలూరి కుమారస్వామి, మామిడి రవి పాల్గొన్నారు.

గోవిందరావుపేట : పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న విజయ్‌రెడ్డి

శ్రీరాముడి కృపతో అందరు బాగుండాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల, జనవరి 22 : శ్రీరాముడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకాంక్షించారు. మండల కేంద్రంలో భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైన ఎమ్మెల్యే పూజలు చేశారు.

మాట్లాడతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గిరిజన దర్బార్‌లో వినతులు

ఏటూరునాగారం, జనవరి 22 : ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పీవో అంకిత్ గిరిజనుల నుంచి వినతులు స్వీకరించారు. కన్నాయిగూడెం మండలం సర్వాయిలోని సారలమ్మ గుడి మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలని తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు పొడెం శోభన్ వినతి పత్రం అందచేశారు. నామినేషన్ పద్ధతిలో మేడారం అభివృద్ధి పనులు ఇవ్వాలని గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి కోరారు. మేడారంలోని మ్యూజియంలో పని కల్పించాలని తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన సిద్ధబోయిన భిక్షపతి, సిద్ధబోయిన అనిల్ కోరారు. దర్బార్‌లో ఏపీవో వసంతరావు, ఎస్టీసీ డీఎస్ వెంకన్న, ఎస్వో రాజ్‌కుమార్, ఏవో వేణుగోపాల్, ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్, తహసీల్దార్ ఖాజామొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీవో అంకిత్

డీపీవో, సర్పంచ్‌పై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

ములుగు రూరల్, జనవరి 22 : ఆదివాసీ హక్కులను కాపాడాలని, వాటికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ హెచ్చరించారు. తమ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్న డీఎల్‌పీవో స్వరూపారాణి, జాకారం సర్పంచ్ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని నాయకపోడ్ ఆధ్వర్యంలో గట్టమ్మ పూజారులు సోమవారం అదనపు కలెక్టర్ శ్రీజకు ఫిర్యాదు చేశారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ తమకు తెలియకుండా టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తే షాపులను తొలగిస్తామని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనట్లయితే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సురేందర్ హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, మొగిలి, రమేశ్, రవి, పూర్ణచందర్, ముతేశ్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌తో మాట్లాడుతున్న పూజారులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయాలి
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

వెంకటాపురం (నూగూరు), జనవరి 22: ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆయన తొలిసారి మండలంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఎదిర గ్రామం నుంచి విజయపురి కాలని, సూరవీడు, కొండాపురం, ఆలుబాక, బోదాపురం, రామచంద్రాపురం, వీరభద్రవరం, మొర్రవాని గూడెం, పాత్రాపురం, చొక్కాల వెంకటాపురం గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని పాలెం ప్రాజెక్టు కాల్వలకు తక్షణమే ప్రభుత్వం మరమ్మతులు చేయించాలన్నారు.

ఆయన వెంట రావులపల్లి రాంప్రసాద్, గుడవర్తి నర్సింహమూర్తి, తాళ్లపల్లి రమేశ్ గౌడ్, అరికల తిరుపతిరావు, నవాబ్, గంపా రాంబాబు, పిళ్లారిశెట్టి మురళి, వేల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్, జక్కుల సమ్మయ్య, పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి తదితరులున్నారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

వాజేడు : భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం మండలంలో పర్యటించనున్నారని, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెనుమళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తొలిసారిగా పస్తున్నారని, ఆరుగుంటపల్లి నుంచి టేకులగూడెం వరకు అన్ని గ్రామాల్లో పర్యటన కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- రాఘవపట్నం అప్రోచ్ రోడ్డు పరిశీలన
- 'నమస్తే' కథనానికి స్పందన

గోవిందరావుపేట, జనవరి 22 : మండలంలోని రాఘవపట్నం వద్ద చేపట్టిన బ్రిడ్జి మరమ్మతు, అప్రోచ్ రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన 'జాతరకు దారేది?' కథనానికి కలెక్టర్ స్పందించారు. రాఘవపట్నం జంపన్నవాగు బ్రిడ్జి వద్దకు చేరుకొని మరమ్మతుతో పాటు అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతర సమీపిస్తున్నందున పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మేడారం భక్తులకు రవాణా పరమైన ఇబ్బందులు కలుగకుండా మరమ్మతు పనులు కొనసాగించాలనని సూచించారు. భక్తులకు అప్రోచ్ రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఏఈ అజిత్ ఉన్నారు.

అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధికారులు

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 22 : ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజలు అందజేసిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణికి డబుల్ బెడ్రూం ఇండ్లు, భూ సమస్యలపై 28 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఒక వేళ దరఖాస్తులు తిరస్కరణకు గురైతే పూర్తి వివరాలను సంబంధిత అభ్యర్థికి తెలపాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించి 12 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల సమస్యలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

గణపురం, జనవరి 22 : మండల కేంద్రంలోని చేపలు, కూరగాయలు, సూపర్ మార్కెట్లు, మెడికల్, కిరాణా షాపులను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఈ శ్రీలత తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాపారస్తులు తూకంలో రాళ్లను కాకుండా ప్రభుత్వం ముద్రలు వేసిన ఇనుప బాట్లను వాడాలని, త్రాసులను చెక్ చేయించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ ఎండీ హఫీజ్, సిబ్బంది అనిల్, ఖలీద్ పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆర్చిగేట్‌కు రంగులు వేస్తున్న పేయింటర్లు

గద్దెల సుందరీకరణ పనులు ప్రారంభం

తాడ్వాయి, జనవరి 22 :మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల సుందరీకరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. గద్దెల చుట్టూ ఉన్న సాలహారంతో పాటు అమ్మవార్ల ఆర్చి గేట్లకు రంగులు వేస్తున్నారు. అలాగే సారలమ్మ, సమ్మక్క గుడులకు పెయింటింగ్ చేస్తున్నారు. మహా జాతర సమీపిస్తుండడంతో కూలీల సంఖ్యను పెంచి పనుల్లో వేగం పెంచారు. అలాగే దేవాదాయ శాఖ అధికారులు హుండీలకు మరమ్మతు పనులు చేస్తున్నారు. స్టోర్ రూమ్‌లో భద్రపరిచిన హుండీలను బయటకు తీయించి వెల్డింగ్ పనులతో పాటు శుభ్రం చేయిస్తున్నారు.

భక్తులకు మెరుగైన వైద్య సేవలు

తాడ్వాయి, జనవరి 22 : జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య తెలిపారు. ముందస్తు మొక్కులకు వేలాది మంది భక్తులు వస్తుండడంతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు జాతర పరిసరాల్లో సోమవారం ఆయన పర్యటించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు జంపన్నవాగు, చిలకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసీ సూపర్‌వైజర్లకు సూచించారు. ఆయన వెంట ఆఫీస్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, ముబ్బసిర్ మహమ్మద్, డీపీఎంవో సంజీవ రావు, హెచ్ఈవో సమ్మయ్య ఉన్నారు.

ఇద్దరికి జాతీయ సేవా రత్న అవార్డులు

అవార్డును అందుకుంటున్న మురహరి మధుసూదన్

భూపాలపల్లి రూరల్/మహదేవపూర్, జనవరి 22 : జాతీయ సేవా రత్న అవార్డును భూపాలపల్లి పట్టణం కాకతీయకాలనీకి చెందిన మురహరి మధుసూదన్, మహదేవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషి చేసిన ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతియేటా జాతీయ సేవా రత్న అవార్డును అందజేస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రదానోత్సవ కార్యక్రమంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ వారికి అవార్డులను అందజేశారు.

భూ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఏటూరునాగారం, జనవరి 22 : వాజేడు, వెంకటాపురం మండలాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ వెంకటాపురం మండలం బెస్తగూడెంలో ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న గిరిజనేతరులపై కేసులు నమోదు చేయాలని, అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని, ఆదివాసీలపై దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ, నాయకులు మట్టి రమేశ్, చింత మోహన్, కారం రాజబాబు, పర్సిక సురేందర్, పలు గ్రామాలకు చెందిన ఆదివాసీలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

గణపురం, జనవరి 22 : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన శ్రీపతి నిఖిల్ (23) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి చేను వద్దకు వెళ్తున్నట్లు తల్లిదండ్రులు రాజయ్య, రాజేశ్వరికి చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వారు సోమవారం చేను వద్దకు వెళ్లి చూడగా నిఖిల్ మృతి చెంది ఉన్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

టేకుమట్లలో వృద్ధుడు..

టేకుమట్ల : మండలంలోని రామకృష్ణాపూర్(వీ)కి చెందిన అడగానికి కిషన్ రావు (65) కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కిషన్‌రావుకు రెండేళ్ల క్రితం పక్షవాతం రాగా, మందులు వాడుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం కడుపునొప్పి విపరీతంగా రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన చిన్న కుమారుడు సాంబశివుడు వెంటనే చిట్యాల ఆస్పత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు సాంబశివుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చోరీ కేసులో ఒకరికి రిమాండ్

మహదేవపూర్, జనవరి 22 : గ్యాస్ సిలిండర్ల చోరీ కేసులో సోమవారం ఒకరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన సోమవారం వెల్లడించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇటీవల సంక్రాంతి సెలవుల్లో నాలుగు గ్యాస్ సిలిండర్లు చోరీకి గురయ్యాయని పాఠశాల ఎస్వో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు మండల కేంద్రానికి చెందిన కుర్రి లక్ష్మణ్ వాటిని దొంగిలించినట్లు గుర్తించి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగు రూరల్, జనవరి 22 : ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదై ఉండి ప్రమాదశాత్తు చనిపోయిన వారి కుటుంబంతో పాటు అంగవైకల్యం పొందిన వారు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సహాయ కార్మిక అధికారి వీ వినోద సోమవారం తెలిపారు. 2022 మార్చి 31 వరకు కార్డు నమోదు చేసుకొని ఉన్న వారు చనిపోతే వారి నామినీకి రూ. 2 లక్షలు, అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ. లక్ష చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు కలెక్టరేట్‌లోని కార్మిక శాఖ కార్యాలయం, 9492555282 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ బోర్డుల పరిశీలన

వెంకటాపూర్, జనవరి 22 : మండలంలోని జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాలలో ఎస్ఎంసీ నోటిఫికేషన్ బోర్డులను జిల్లా క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న నిర్వహించే ఎన్నికల విషయమై తల్లిదండ్రులకు తెలిపి వారంతా పాల్గొనేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు.

బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

మాట్లాడుతున్న అనూష

మహదేవపూర్/పలిమెల, జనవరి 22 : బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా మిషన్ శక్తి ఇన్‌చార్జి కోఆర్డినేటర్ అనూష అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో సోమవారం మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలిమెల మండలం పంకెన కేజీబీవీలో బాలికల హక్కులు, చట్టాలు, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజకొమురయ్య, శైలజ, మమత, కనకలక్ష్మి, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618
9182777213 WARANAGAL
9182777556
9182777557
9182777558 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది: 30.01.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
మల్లంపల్లి	73197354349	బొమ్మరబోయిన ఈశ్వరమ్మ, ఇం.నెం. 2-31, దేవనగర్, మల్లంపల్లి, ములుగు
సింబోగో క్షత్రకమునే	73196301885	మాత్ర రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సింబోగో క్షత్రకమునే	73198079528	మాత్ర రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సింబోగో క్షత్రకమునే	73205049066	మాత్ర రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
రంగసాయిపేట	73196767595	ఆడెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
రంగసాయిపేట	73197489821	ఆడెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
కాటేజ్‌గ	73198204358	పంగరి విజయ్, ఇం.నెం. 16-02-1948, కరీమాబాద్, సుభాష్ రోడ్, వరంగల్
గార్ల	73195039431	తిప్పరపు రుతు, ఇం.నెం. 1-15, కోత్త పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197162022	భానోత్ భారతి, ఇం.నెం. 17-127, పూనల తాండ, మర్రిగూడెం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197188857	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73210898230	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-